పార్టీ నాయకులతో ఎమ్మెల్యే రాంచంద్రూ నాయక్

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

డోర్నకల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. మంగళవారం ఆయన డోర్నకల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన జైన దేవాలయాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు డోర్నకల్ శివారులో మున్నేరు వాగు పరిసరాల్లో వరద ఉధృతికి దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని డీఈఈ భద్రూనాయక్‌ను ఆదేశించారు. డోర్నకల్‌లో మినీట్యాంక్ బండ్ నిర్మాణం అంచనా వేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్‌లోని పెట్రోల్ బంక్ వద్ద రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారే పెత్తనం చెలాయిస్తున్నారని, మొదటి నుంచి పార్టీలో ఉండి గెలుపునకు కృషి చేసిన తమ ను పట్టించుకోవడం లేదని పలువురు ఎమ్మె ల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెల్లం నాయయక్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కాలా సుమీర్‌చంద్ జైన్, మాదా శ్రీనివాస్, తాళ్లూరి హను మ, తారచంద్, రెడ్డిబోయిన శంకర్, రెడ్డిబోయిన భాస్కర్, వాజిత్, కాలా సుశీల్ కుమార్ జైన్, భూక్యా శ్రీనివాస్, శీలం శ్రీను, రామకోటి, మున్నా, అశ్వక్ పాల్గొన్నారు.

సర్పంచ్‌లను సన్మానిస్తున్న సభ్యులు

కేసీఆర్ పాలన స్వర్ణయుగం

- గ్రామాలు, తండాల్లో సకల సౌకర్యాలు
- ఎంపీపీ భూక్యా మౌనిక

మహబూబాబాద్ రూరల్, జనవరి 23 : కేసీఆర్ పాలనలో ప్రభుత్వం తండాలు, గ్రామాల్లో సకల సౌకర్యాలు కల్పించిందని ఎంపీపీ భూక్యా మౌనిక అన్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయ, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, ఐసీడీఎస్, ఇరిగేషన్ విధానంపై చర్చించారు. అనంతరం మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం తండాలను జీపీలుగా మార్చడంతో అనేక మందికి సర్పంచులు అయ్యే అవకాశం వచ్చిందన్నారు. గతంలో నాలుగు, ఐదు జీపీలకు ఒక సెక్రటరీ ఉండేవారని, కేసీఆర్ ప్రతి జీపీకి సెక్రటరీని నియమించి గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. కేసీఆర్ పాలన స్వర్ణయుగమని, ప్రతి జీపీని ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. అనంతరం ఈ నెల 31తో సర్పంచ్‌ల పదవీకాలం ముగియనుండడంతో మండల పరిషత్ ఆధ్వర్యంలో వారి ఘనంగా సన్మానించి, మెమెంటోలను అందజేశారు. జడ్పీటీసీ లూనావత్ ప్రియాంక, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, వైస్ ఎంపీపీ మల్లయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, ఎంపీవో హరిప్రసాద్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గణిత టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నెల్లికుదురు, జనవరి 23 : జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్టులో మండలంలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్లు పాఠశాల హెచ్ఎం రాందాస్ తెలిపారు. మంగళవారం ఆయన విద్యార్థులను పాఠశాల ఆవరణలో అభినందించారు. 22 జిల్లా గణితఫోరం ఆధ్వర్యంలో తొర్రూరు ఆర్యభట్ట హైస్కూల్‌లో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్టులో పాఠశాలకు చెందిన కే అనూష తెలుగు మీడియంలో ద్వితీయ, ఉదయ్‌కుమార్ ఇంగ్లిషు మీడియంలో తృతీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఉపాధ్యాయులు భిక్షపతి, జబ్బార్, జయప్రకాశ్, నర్సయ్య, ప్రవంతి, అనితాదేవి, ఉమారాణి పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయండి

తొర్రూరు: మున్సిపల్ పాలక మండలి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

- వేసవిలో తాగునీటి కొరత లేకుండా చూడాలి
- తొర్రూరు మున్సిపల్‌పాలక మండలి సమావేశంలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, జనవరి 23: తొర్రూరు మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి కోసం సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ ఆవరణలో చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో మంగళవారం మున్సిపల్ సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులు, అందుబాటులో ఉన్న నిధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాల మేరకు ప్రణాళికా ప్రకారం పనులను చేపట్టాలన్నారు. వేసవి కాలంలో తాగునీటి కొరత లేకుండా నూతన పైపులైన్‌ల ఏర్పాటు చే యాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కుక్కల బెడద లేకుండా వాటిని పట్టి ఏసీబీ సెంటర్‌కు తరలించి దూర ప్రాంతాల్లో వదిలేయాలన్నారు. అంగడి ప్రహరీని సుమారు రూ.కోటితో కట్టినప్పటికీ నిరుపయోగంగా ఉందన్నారు. పట్టణంలో పారిశుధ్య పనులు సక్రమంగా జరగడం లేదని, వీధి దీపాలు, కరెంటు స్తంభాలు, నూతల లైన్ల ఏర్పాటు కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. 550 పోల్స్ అవసరమవుతాయని తన దృష్టికి వచ్చిందని, రోడ్డు వైడింగ్ వంటి ప్రతి పనిపై ముందస్తు సమీక్షలు నిర్వహించిన తర్వాత ప్రారంభించాలన్నారు. లేఅవుట్‌లో గ్రీన్‌ల్యాండ్‌ను వినియోగించుకోవాలని, రానున్న కాలంలో తొర్రూరు రూపురేఖలు మారేవిధంగా సీడీఎఫ్ వర్తింపజేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. తొర్రూరు పట్టణంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, కరెంటు సమస్య, కుక్కల నివారణ చర్యలు, డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ, పెండింగ్ పనులకు అవసరమైన నిధులను మంజూరు చేయించి, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల మీద భారం పడే ఏ ఒక్క పని కూడా చేయొద్దని అధికారులకు సూచించారు. మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వాస్టల్ టోప్పో మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని రోడ్డు వైడింగ్‌కు ప్రణాళికలు చేయాలని, పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. కరెంట్ స్తంభాలు అవసరం మేరకు తెప్పిస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని కార్యక్రమాలను ప్రజలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సలో గ్రామీణ వైద్యుల పాత్ర ఎనలేనిది

గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స చేస్తూ ఎంతో మంది ప్రాణాల రక్షణ కల్పిస్తున్నారని వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘం మండల అధ్యక్షుడు ధర్మారపు హనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నపురపు వెంకన్నగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నెం వెంకన్న, గౌరవ అధ్యక్షుడు సింగారపు భీమ య్య, ప్రధాన కార్యదర్శి శీలం రవీందర్, కోశాధికారి శంకరయ్య, ఉపాధ్యక్షులు రాజమౌళి, యాకయ్య, అనిల్, నజీర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఉద్యోగ భద్రత కల్పించాలని మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్ ప్రభుత్వాన్ని కోరారు. డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సాధారణ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి మున్సిపల్ సిబ్బందితో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 25 సంవత్సరాలుగా మున్సిపాలిటీ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్నామని, చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాంనర్సయ్య, శంకర్, వెంకన్న, యాకయ్య, శ్యామ్, రామస్వామి, వెంకన్న, ఎల్లయ్య, నరేశ్, యాకయ్య, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి వాహనాన్ని వెంబడించిన అధికారులు

పట్టీ కొట్టిన వాహనం, అదుపులోకి తీసుకున్న పోలీసులు

నెల్లికుదురు, జనవరి 23 : మహబూబాబాద్ నుంచి ఓ వాహనంలో గంజాయి తరలిస్తున్నారని తెలుసుకున్న ఎక్సైజ్ పోలీసులు ఆ వాహనాన్ని వెంబడించి పట్టుకున్నట్లు సమాచారం. మహబూబాబాద్ నుంచి వాహనంలో గంజాయిని తరలిస్తున్నారని పక్కా సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు కాపుకాసి ఆ వాహనాన్ని వెంబడించారు. పోలీసులకు చిక్కకుండా తప్పించుకోవాలని డ్రైవర్ నెల్లికుదురు మండలం బంజర బస్‌స్టేజీ నుంచి వాహనాన్ని అతివేగంగా లక్ష్మీపురం గ్రామానికి వెళ్లే దారికి మళ్లించాడు. ఈ క్రమంలో వాహనం అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఎక్సైజ్ పోలీసులు గంజాయి వాహనాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు అందులోని వ్యక్తిని అదుపులోకి తీసుకుని తొర్రూరు ఎక్సైజ్‌కు తరలించినట్లు సమాచారం. ఘటనపై స్థానిక పోలీసులను సంప్రదించగా.. తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. తొర్రూరులో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

హైకోర్టును ఆశ్రయించిన మార్కెట్ పాలకవర్గం డైరెక్టర్లు

కేసముద్రం, జనవరి 23: మార్కెట్ పాలక వర్గాన్ని ప్రభుత్వం రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ కేసముద్రం మార్కెట్ డైరెక్టర్లు మంగళవారం హైకోర్టును ఆశ్రయించారు. కేసముద్రం మార్కెట్ చైర్‌పర్సన్‌గా నీలం సుహాసిని, మరో 11 మంది డైరెక్టర్లను నియమిస్తూ కేసీఆర్ ప్రభుత్వం మార్చి 24న ఉత్తర్వులు విడుదల చేసింది. వీరి పదవీకాలం 2ఏండ్లు కాగా, మార్చి 27న ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుతం ఏర్పడిన ప్రభుత్వం మార్కెట్ పాలకవర్గాలను రద్దు చేస్తూ ఇటీవల జీవో జారీ చేసింది. దాన్ని సవాల్ చేస్తూ మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీశ్‌నాయక్ హైకోర్టును ఆశ్రయించారు. తమ పదవీకాలం పూర్తి కానందున ప్రస్తుత ప్రభుత్వ జీవోను కొట్టివేసి తమ పాలకవర్గాన్ని కొనసాగించాలని కోరినట్లు హరీశ్‌నాయక్ తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

బయ్యారం, జనవరి 23 : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని వెంకట్రాంపురం జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి, ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లింగరాజు, ఉపాధ్యాయులు రమేశ్, వీరన్న, ఖాజా పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

డోర్నకల్, జనవరి 23: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని బిగ్ హెల్ప్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్ బిచ్చు అన్నారు. మంగళవారం డోర్నకల్ జడ్పీహెచ్ఎస్‌లో బిగ్ హెల్ప్ ఇండియా సహకారంతో విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. హెచ్ఎం నర్సింహారావు, ఉపాధ్యాయులు అప్పిరెడ్డి, సురేశ్ బాబు పాల్గొన్నారు.

మార్కెట్‌లో చర్చలు విఫలం

కేసముద్రం, జనవరి 23: కార్మికుల కూలి రేట్ల పెంపు, మిర్చి కొనుగోళ్ల మార్కెట్‌లో మంగళవారం రైతులు, కార్మికులు, వ్యాపారులతో జరిగిన చర్చలు విఫలమైనట్లు మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వరరావు అన్నారు. కూలీ రేట్లు పెంచాలని కొన్ని రోజుల నుంచి కార్మికులు కోరుతుండడంతో రైతు సంఘాల నాయకులతో మాట్లాడినట్లు తెలిపారు. మిర్చి కొనుగోళ్ల కమీషన్ విషయంలో రైతులు, వ్యాపారులకు మధ్య ఏకాభిప్రాయం రాకపోవడంతో చర్చలను ఈ నెల 27కు వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, వ్యాపారులు గార్లపాటి ప్రమోద్, ఆకాశ్, రైతులు బొబ్బాల యాకూబ్‌రెడ్డి, పోలెపల్లి చెన్నారెడ్డి, కార్మిక నాయకులు శివ్వారపు శ్రీధర్, కంచ వెంకన్న, కొట్టం అంజయ్య, మార్కెట్ అధికారులు రాజేంద్రప్రసాద్, రాజేందర్ పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మురళీ నాయక్

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం..

ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, జనవరి 23 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రీనారాయణ, వెంకటరెడ్డి, రామోజీనాయక్, హల్యానాయక్ పాల్గొన్నారు.

భగీరథ లీకేజీలను శాశ్వతంగా అరికట్టాలి

పైపులైన్ లీకేజీని పరిశీలిస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, జనవరి 23 : మున్సిపాలిటీలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీలను శాశ్వతంగా అరికట్టాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన 19 వార్డులోని ప్రధాన రహదారిపై లీకైన పైపులైన్‌ను పరిశీలించి మాట్లాడారు. మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో భగీరథ పైపులైన్ల లీకేజీకి అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. స్వచ్ఛమైన నీరు రోడ్డు పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు. చైర్మన్ వెంట నీటి సరఫరా సిబ్బంది జగన్ ఉన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న నరేశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు

'రాష్ట్రస్థాయి కరాటే'లో అభ్యాస్ విద్యార్థుల ప్రతిభ

తొర్రూరు, జనవరి 23: రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు అభ్యాస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ కే నరేశ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత, ఇన్‌చార్జి శివ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

చిన్నగూడూరు, జనవరి 23 : కుక్కల దాడిలో బాలుడికి గాయాలైన ఘటన మంగళవారం మండలంలోని ఉగ్గంపల్లిలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఏనుగంటి వినయ్ తన తాతతో కలిసి పశువుల పాక వద్దకు వెళ్తుండగా వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. కుటుంబ సభ్యులు బాలుడిని చికిత్స కోసం దవాఖానకు తీసుకెళ్లారు. గ్రామం లో ఊరకుక్కల బెడద తీవ్రంగా ఉందని, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్‌గా విజయేందర్ ఎన్నిక

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 23: తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్‌గా పంతం విజయేందర్ నియమితులయ్యారు. జేఏసీ రాష్ట్ర చైర్మెన్ కోటూరి మానవతారాయ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించి మాట్లాడారు. తెలంగాణలో పదేళ్లుగా విద్యార్థి, నిరుద్యోగ జేఏసీని నడుపుతూ వారికి నిజమైన గొంతుకగా మారిందన్నారు. రానున్న రోజుల్లో జేఏసీని బలమైన శక్తిగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీ ఉపాధ్యక్షుడు పంతం సురేందర్, ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్యామ్, కార్యదర్శి వేల్పుకొండ సురేశ్, సంయుక్త కార్యదర్శి యనమాల రాజు, ఓయూ అధ్యక్షుడు పట్ల నాగరాజు, హేమంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

కేసముద్రం, జనవరి 23 : నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని మంగళవారం మండలంలోని కల్వల ప్రభుత్వ పాఠశాల, శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎంలు బండారు నరేందర్, యాకాంతంగౌడ్ మాట్లాడారు. ఉపాధ్యాయులు వెంకట్రామనర్సయ్య, సదానందం, రోజారాణి, నాగేందర్, రత్నమాల, రాజేంద్రాచారి, రాములబలరాం పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని నేను సైతం యూత్ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దముప్పారంలోని అమ్మఒడి ప్రేమ శరణాలయంలో నిర్వహించారు. బోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వృద్ధులకు దుస్తులు, పండ్లు అందజేశారు. నేను సైతం అసోసియేషన్ యూత్ అధ్యక్షుడు కొక్కు ఓంకార్, చిర్ర సతీశ్, శ్రీకాంత్, శాంతకుమార్, లింగస్వామి, నరేశ్, మనోజ్, నవీన్, ఎంపీటీసీ యాకన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

దంతాలపల్లి, జనవరి 23: మండలంలోని పెద్దముప్పారం గ్రామానికి చెందిన కొడుపుగంటి సుధాకర్ ఇటీవల మృతిచెందారు. పూర్వవిద్యార్థులు కొందరు మంగళవారం అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.17వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు రాంబాబు, రాజేందర్, సంజీవరావు, ఉపేందర్, సంపత్, రాంబాబు, వెంకట్, విష్ణు, మహేశ్, అజీజ్‌పాషా పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

కురవి(సీరోలు), జనవరి 23 : సీరోలు ఎంపీటీసీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భోజ్యానాయక్‌కు ఇటీవల శస్త్రచికిత్స జరుగగా, విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కురవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు తోట రమేశ్, మహబూబాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మక్కల వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు మక్కగోపన్న, మోదుగులగూడెం అధ్యక్షుడు గాడిపల్లి రాములు, రైతు కో కన్వీనర్ బానోత్ దేవేందర్, మల్లయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

20 క్వింటాళ్ల బెల్లం పట్టివేత

నర్సింహులపేట, జనవరి 23: ఆంధ్రప్రదేశ్ నుంచి మండలంలోని తండాలకు తరలిస్తున్న నల్లబెల్లం, వాహనాన్ని సీజ్ చే సి, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గండ్రాతి సతీశ్ మంగళవారం తెలిపారు. రోడ్డు పక్కన అనుమానాస్పదంగా నిలిపిన వాహనాన్ని పోలీసులు తనిఖీ చేయగా, అందులో 20 క్వింటాళ్ల నల్లబెల్లం, 50కిలోల పటిక దొరికింది. వాటిని స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేసి, మరిపెడ మండలం నేతావత్‌తండాకు చెందిన నేతావత్ వెంకటేశ్, రాయపర్తి మండలం సన్నూరుకు చెందిన చిన్నపాక వెంకన్నపై కేసు నమోదు చేశారు. నల్లబెల్లం, పట్టిక విలువ రూ.2లక్షల వరకు ఉంటుందని ఎస్సై చెప్పారు.

సీజ్ చేసిన బెల్లం వాహనం, నిందితుల అరెస్ట్ చూపుతున్న ఎస్సై సతీశ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KUDA PLOTS FOR SALE

★Hanumakonda సిటికి అతి దగ్గరలో తక్షణమే నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. వెంటనే సంప్ర: T. రవి, సెల్: 9533398666

NTW-5684

PLOTS FOR SALE

★అతి తక్కువ ధరలో ప్లాట్లు.. 121 చ.గజాల ప్లాటు రూ. 2,40,000/- యాదగిరి గుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు) స్పాట్ రిజి||-100% వాస్తు, ఫెన్సింగ్, గేటు, సెక్యూరిటి కలదు. సెల్: 9030769178

NTW-323116

CHANGE OF NAME

I, Smt. VIJAYA LAXIMI W/o G. Bhadraiah (Old Name) my name changed as GOWRI SHETTY VIJAYA LAXMI (Updation Aadhar & DOB: 15-06-1953) W/o G. BHADRAIAH (New Name), R/o H.No. 2-9-137/1/4, Vikas Nagar, Hanamkonda, Hanumakonda District, T.S. and Solemnly Declare.

PLOT FOR SALE

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255

NT-320381

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618 9182777213

WARANAGAL 9182777556 9182777557 9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565

షార్ట్‌సర్క్యూట్‌తో గృహోపకరణలు దగ్ధం

రూ.9 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు వెల్లడి

కేసముద్రం: దగ్ధమైన గృహోపకరణలు

కేసముద్రం, జనవరి 23: షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లోని గృహోపకరణాలు దగ్ధమైన ఘటన మండలంలోని ధర్మారంతండా శివారు వెంక్యాతండాలో సోమవారం రాత్రి జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. వెంక్యాతండాకు చెందిన కున్సోత్ బాబు కుటుంబ సభ్యులతో కలిసి అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా దుర్గమ్మ గుడి వద్ద చేపట్టిన అన్నదానానికి వెళ్లారు. ఈ క్రమంలో ఇంట్లో నుంచి పొగ వస్తుండడంతో గమనించిన స్థానికులు వారికి సమాచారం అందించారు. కుటుంబ సభ్యులంతా ఇంటికి వచ్చేలోపే మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారంతో మహబూబాబాద్ నుంచి ఫైర్ ఇంజిన్ వచ్చి మంటలను అదుపులో తీసుకొచ్చింది. రూ.2 లక్షల నగదు, కంప్యూటర్, 400 గ్రా ముల వెండి, 2తులాల బంగారం, జిరాక్స్ మిషన్, డ్రెస్సింగ్ టేబుల్, ఫ్రిజ్, బీరువా, 3 క్వింటాల్ ధాన్యం, దుస్తులు కాలిబూడిదయ్యాయి. వాటి విలువ సుమారు రూ.9 లక్షల వరకు ఉంటుందని బాధితుడు తెలిపాడు. ఆర్ఐ బాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆస్తినష్టాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. బాబు కుటుంబాన్ని ప్